ఫులే స్ఫూర్తితో కుల వ్యవస్థ నిర్మూలనకు పోరాడదాం

ఎదులాపురం, న్యూస్‌టుడే : మహాత్మా జ్యోతిబాపులే స్ఫూర్తితో కుల వ్యవస్థ నిర్మూలనకు పోరాటాలు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జగన్‌సింగ్ పిలుపునిచ్చారు. ఫులే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కుమురంభీం భవన్‌లో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు సురేష్, సాయికుమార్, ఆశోక్, తారాబాయి, తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ల సాధనకు ఉద్యమిద్దాం

దీక్షలో పాల్గొన్న బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్, బీసీ సంఘాల నాయకులు

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే : స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు ఉద్యమించాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు డి.రాజారాం యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనం ఎదుట బీసీ కులాల ఐక్యవేదిక, బీసీ జనసభ, ఆధ్వర్యంలో నిర్వహించిన సత్యాగ్రహ దీక్షలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమగ్ర కుల గణన చేపట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. బీసీల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఏటా బడ్జెట్‌లో బీసీలకు రూ.20 వేల కోట్లు కేటాయించాలని, ఎంబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసేవరకు ఒత్తిడి తీసుకొస్తామన్నారు. దీక్షలో సాయిబాలకుంట ట్రస్టు ఛైర్మన్ డా.రవికిరణ్ యాదవ్, బీసీ సంఘాల నాయకులు మేకల కృష్ణ, వేణుకుమార్, నారాయణ, హన్మాండ్లు యాదవ్, ఈర్ల సత్యనారాయణ, పార్థసారథి, అన్నదానం జగదీశ్, రఘువీర్ యాదవ్, రవికాంత్, వేణుగోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కన్నం మోహన్‌బాబు Retd. Prinicipal, Adilabad	కె. భోజన్న Retd. Chief Manager, TGB, Adilabad	సి. సుఖ్‌దేవ్ Retd. S.A. Teacher, Bazarhathnoor
బి. జగదీశ్ Retd. O.A., Postal Dept., Adilabad	ఆర్. పురుషోత్తం Retd. S.A. Teacher, Sonala	ఆర్. ప్రకాష్ Retd. S.A. Teacher, Sonala

జాదవ్ మహేందర్ SA Maths	ఈడ్గామ్ రాజేశ్వర్ SA Bio. Sci.		
గడ్డల వెంకటరమణ SA Telugu	రాథోడ్ రవింధర్ SA Hindi		
పలేటి సుభాష్‌రెడ్డి SA Social	బొంగురాల ప్రహ్లాద్ SA Eng.	గుండోజి రాకేష్‌కుమార్ HM MPPS	చిలుక సతీష్ SGT Union Gen. Sec.
సత్యూట్ సునీల్ SA Maths ZPSS Bheemsari	ఠాకూర్ గంగాసింగ్ SA Eng. ZPSS Kumari	చిట్ల రవికుమార్ SA Eng. ZPSS Yenda	సుదబోయిన సుధర్‌గౌడ్ SA Telugu ZPSS Kowta (B)
అవుమారి రమేష్‌బాబు SA Phy. Science ZPSS Kadem	కోవ సీతారాం SA Hindi ZPSS Mediguda K కెజాల్	రాథోడ్ రవిరాజ్ SGT మర్లపల్లి	నల్ల రాజమణి AAPC Chairman
చిటిమెల అడెల్ల స్కావెంజర్	కోటాడి స్వామి స్కావెంజర్	కైపెల్లి రాజు MDM	అయిటి గోదావరి MDM

విద్యార్థిని విద్యార్థులు, MPPS, ZPSS - Kangutta

ఈనాడు ఆదిలాబాద్

పంటల కొనుగోలులో ఇబ్బందుల్లేకుండా చర్యలు

? : ఏటా పత్తి కొనుగోలులో తేమ శాతం నిర్ధారణలో సీసీఐ రైతులను ఇబ్బందులకు గురి చేస్తోంది?

✔ : ప్రభుత్వ నిబంధనల మేరకు పత్తిలో 8 శాతం తేమ ఉంటే మద్దతు ధర చెల్లిస్తారు. అంతకంటే ఎక్కువ ఉంటే ఒక శాతానికి కిలో ధర కోత ఉంటుంది. ఇలా 12 శాతం తేమ వరకు సీసీఐ కొనుగోలు చేస్తోంది. తేమ శాతాన్ని మూడు సార్లు తీసుకొని, సగటు తేమను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పాం. ప్రారంభంలో సహజంగానే తేమ ఎక్కువగా ఉంటుంది. రైతులు పత్తిని ఆరబెట్టుకొని తీసుకొస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

? : పత్తి క్రయవిక్రయాల్లో సీసీఐ, వ్యాపారులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి?

✔ : సమగ్ర సర్వే ఆధారంగా ఆన్‌లైన్‌లో పేర్లు ఉన్న రైతుల నుంచి మాత్రమే పంటను కొనుగోలు చేస్తారు. రైతులు ఇతరులకు తమ పట్టాపాసు, బ్యాంకు ఖాతా జిరాక్స్‌లు ఇవ్వొద్దు. దళారులు, వ్యాపారులు ఎవరైనా ప్రభుత్వాన్ని మోసగించడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవు.

? : పంట నిర్ధారణలో ఏటా రైతులు ఇబ్బందులు పడుతున్నారు? తిరిగి మార్కెట్లో బారులు తీరి నిలబడాల్సి వస్తోంది?

✔ : పంట కొనుగోలులో వ్యవసాయ శాఖ చేపట్టిన పంటల సమగ్ర సర్వే వివరాలను ప్రామాణికంగా తీసుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. ఆధార్ నెంబరుతో రైతు ఎన్ని ఎకరాల్లో పంట సాగు చేశాడనేది తెలుస్తుంది. పత్తిలో ఎకరానికి 12 క్వింటాళ్లు, సోయాలో ఆరు క్వింటాళ్లు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఉన్నాయి. మార్కెట్‌కు వచ్చిన తర్వాత ఇబ్బంది కలగకుండా ఆధార్‌తో రైతు ఎన్ని ఎకరాల్లో పంట సాగు చేశాడనేది ముందే తెలుసుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

? పంటను కొనుగోలు చేస్తున్నా.. డబ్బులు సకాలంలో ఇవ్వడం లేదంటున్నారు?

✔ : పత్తిని సీసీఐ, సోయాను మార్క్‌ఫెడ్ కొనుగోలు చేస్తోంది. వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. పంటను విక్రయించే రైతులు తమ బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం ఉన్నది లేనిది ముందే తెలుసుకుంటే ఇబ్బందులు ఉండవు.

? : పత్తి సాగు పెరిగిన నేపథ్యంలో ఈ సీజన్‌లో ఎక్కువగా వస్తుందని అంటున్నారు?

✔ : గతేడాది 28.72 లక్షల ఎకరాల్లో పత్తి సాగు కాగా 20 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి వచ్చింది. ఈ సీజన్‌లో 22.58 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి వస్తుందని అంచనా.

'న్యూస్‌టుడే' ముఖాముఖిలో మార్కెటింగ్ శాఖ జేడీ పి.శ్రీనివాస్

? ప్రశ్న : పంట ఉత్పత్తుల కొనుగోళ్లకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

✔ జవాబు : ఉమ్మడి ఆదిలాబాద్‌లో 24 కేంద్రాలు ఉన్నాయి. మార్కెట్ల వారీగా క్రయవిక్రయాలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశాం. ఇప్పటికే ఉమ్మడి జిల్లాల వారీగా మార్కెట్ సిబ్బందితో ఏర్పాట్లు, ఇబ్బందులు తదితర వాటిపై చర్చించాం. రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించాం.

'న్యూస్‌టుడే' కథనానికి స్పందన

రైతులు పండించిన పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేసేలా కార్యాచరణ రూపొందించాం. పత్తి, సోయా తదితర పంట ఉత్పత్తుల కొనుగోలుకు సంబంధించి కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం. వ్యాపారులు, దళారులు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు పి.శ్రీనివాస్ హెచ్చరించారు. పత్తి, సోయా, ఇతర పంట ఉత్పత్తుల కొనుగోళ్లకు తమ శాఖ సిద్ధంగా ఉందన్నారు. ఆయనతో 'న్యూస్‌టుడే' ముఖాముఖి నిర్వహించింది. ఆ వివరాలివిగో..

నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో ప్రమాణం చేయిస్తున్న ఎన్నికల అధికారి నరేందర్

పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడిగా కృష్ణకుమార్

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే : ఆసక్తిని రేకెత్తించిన ప్రోగ్రెసివ్ రిక్గ్నైజ్డ్ టీచర్స్ యూనియన్(పీఆర్‌టీయూ) ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా కొమ్ము కృష్ణకుమార్ మూడోసారి ఎన్నికయ్యారు. ప్రత్యర్థి ప్యానల్ అధ్యక్ష అభ్యర్థి కుడాల రవిందర్‌పై 15 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆదివారం పీఆర్‌టీయూ భవన్ వేదికగా పోలింగ్ జరిగింది. మొత్తం ఓటర్లు 99 కాగా.. కృష్ణకుమార్‌కు 57 ఓట్లు.. రవిందర్‌కు 42 ఓట్లు వచ్చాయి. ప్రధాన కార్యదర్శిగా గెలుపొందిన తిరుతోపు నరసింహస్వామికి అత్యధికంగా 59 ఓట్లు రాగా.. సమీప ప్రత్యర్థి సూర్యకాంత్ 40 ఓట్లతో ఓటమి చవిచూశారు. జిల్లాలో అత్యధిక సభ్యత్వం కలిగిన సంఘం కావడంతో రెండు ప్యానళ్ల ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రచారం సాగించాయి. కట్టుదిట్టమైన పోలీసుల బందోబస్తు నడుమ పోలింగ్ జరిగింది. సాయంత్రం ఓట్ల లెక్కింపు తర్వాత ఎన్నికల అధికారిగా వ్యవహరించిన నిర్మల్ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌బాబు ఫలితాలు ప్రకటించారు. రాష్ట్ర ఆసోసియేట్ అధ్యక్షుడు ఇన్నారెడ్డి ఎన్నికల పరిశీలకుడిగా వ్యవహరించారు. ఫలితాల అనంతరం కృష్ణకుమార్ ప్యానల్ గెలుపు సంబరాలు చేసుకున్నారు.

నూతన కార్యవర్గం ఇదే..

జిల్లా అధ్యక్షుడిగా కె.కృష్ణకుమార్, ప్రధాన కార్యదర్శిగా టి.నరసింహస్వామి, అసోసియేట్ అధ్యక్షులుగా బి.గంగయ్య, ఆర్.అశ్విన్‌కుమార్, సులోచనరాజి, ఉపాధ్యక్షులుగా ఇ.వెంకటరమణరెడ్డి, ఆర్.సంతోష్‌కుమార్, ఎస్.నర్సయ్య, ఎం.గంగాధర్, టి.సదానందం, కృష్ణవేణి, కార్యదర్శులుగా యస్.వెంకట్, సీ.హెచ్.సంతోష్, కె.శ్రీకాంత్, సురాజి, అరుణ ఎన్నికయ్యారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు

ఆదిలాబాద్ అర్బన్: ఖానాపూర్ చెరువు పరిధిలో ఏళ్లుగా నివాసమున్న వారి ఇళ్లను ప్రభుత్వం కూల్చబోదని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు గుడి పెల్లి నగేష్ అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చెరువులో మురుగు కలవకుండా భారాస హయాంలో మురుగు శుద్ధి కేంద్రం మంజూరైందని, అక్కడ కొత్తగా ఇళ్ల నిర్మాణం చేపట్టకుండానే సర్వే చేస్తున్నారని ఆర్డీఓ తెలిపారని పేర్కొన్నారు. బల్దియా ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపక్షాల నాయకులు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. పార్టీ నాయకులు షకీల్, అలీమ్, మహేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర ట్రైకార్ ఛైర్మన్ పర్యటన

ఉట్నూరు, న్యూస్‌టుడే : గిరిజనాభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించేందుకు సోమవారం ఆదిలాబాద్ జిల్లాకు వస్తున్న రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ ఛైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ పర్యటనను విజయవంతం చేయాలని ఐటీడీఏ ఈఈ రాథోడ్ భీంరావు అన్నారు. ఉదయం 11.30 గంటలకు గుడిహత్నూర్ మండలానికి చేరుకుంటారని తెలిపారు. గిరిజన రైతులతో సమావేశమవుతారు. కేస్లాపూర్‌కు చేరుకొని నాగోబా దర్శనం చేసుకుంటారని పేర్కొన్నారు. ఆ తరువాత ఇంద్రవెల్లిలో గిరిజన రైతులతో సమావేశమవుతారు. ఉట్నూరుకు చేరుకొని ఐటీడీఏ పీవో, యూనిట్ అధికారులతో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారన్నారు. గిరిజన యువత నిర్వహించే పరిశ్రమను పరిశీలిస్తారన్నారు.

(c) eenadu

దసరాకు 412 ప్రత్యేక బస్సులు

న్యూస్‌టుడే, ఆదిలాబాద్ అర్బన్ :

దసరా బతుకమ్మ పండగల నేపథ్యంలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసేందుకు ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేసింది. సంస్థకు ఆదాయాన్ని పెంచడంతో పాటు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించినప్పటి నుంచి ఆర్టీసీలో ప్రయాణించే వారి సంఖ్య భారీగా పెరిగింది. గతంలో రోజుకు సగటున 1.50 లక్షల మంది ప్రయాణిస్తే మహాలక్ష్మి పథకం తర్వాత అది 2.75 లక్షలకు చేరుకుంది. అందులో మహాలక్ష్మి ప్రయాణికులే 1.50 లక్షల మంది ఉండటం గమనార్హం. సగటున 90 శాతం ఆక్యుపెన్సీ రేషియో(బస్సులో సీట్లు, ప్రయాణికుల నిష్పత్తి) నమోదవుతోంది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆదిలాబాద్ రీజియన్ వ్యాప్తంగా ఆరు డిపోల పరిధిలో 412 బస్సులను హైదరాబాద్‌కు నడిపేందుకు సిద్ధమైంది.

● ప్రయాణికుల చేరవేతకు ఆర్టీసీ కార్యాచరణ

అక్టోబరు 1 నుంచి సర్వీసులు ప్రారంభం

ప్రభుత్వం పండగల నేపథ్యంలో అక్టోబరు 2 నుంచి విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించింది. కళాశాలల్లో చదివే విద్యార్థులు, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారాల నిమిత్తం హైదరాబాద్‌లో నివసిస్తున్న వేలాది మంది పండగకు సొంతూళ్లకు పయనమవుతారు. వారిని దృష్టిలో ఉంచుకుని అక్టోబరు 1 నుంచి 11 వరకు రీజియన్ పరిధిలోని ఆదిలాబాద్, ఉట్నూరు, నిర్మల్, భైంసా, ఆసిఫాబాద్, మంచిర్యాల డిపోల నుంచి హైదరాబాద్‌కు అక్కడి నుంచి డిపోలకు రాకపోకలు సాగించేందుకు 412 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఇందులో 120 బస్సులు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులను నడపనున్నారు. సూపర్ లగ్జరీ, గరుడ, లహరి బస్సులు 282 వరకు నడపనున్నారు. పండగ తర్వాత తిరుగు ప్రయాణంలో మళ్లీ రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను నడపేందుకు ఏర్పాట్లు చేశారు.

ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు



ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు

- సోలోమన్, ఆర్టీసీ రీజనల్ మేనేజరు

దసరా, బతుకమ్మ పండగలను దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులను హైదరాబాద్ నుంచి సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఆరు డిపోల పరిధిలో 412 బస్సులను ఏర్పాటు చేశాం. తిరుగు ప్రయాణంలో సైతం రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తాం. ప్రజలు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి.

నవరాత్రి ఉత్సవాల వేళ బాసరలో ఆర్జిత సేవలు నిలిపివేత

ముధోల్(బాసర), న్యూస్‌టుడే: బాసర సరస్వతి మాత ఆలయంలో వచ్చే నెల 3 నుంచి 12వ తేదీ వరకు దసరా నవరాత్రి ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఇందులో భాగంగా ఆలయంలో జరిగే పలు ఆర్జిత పూజలను నిలిపివేస్తున్నట్లు ఆలయ ఇన్‌ఛార్జి ఈఓ విజయరామారావు తెలిపారు. వచ్చే నెల 3 నుంచి 11వ తేదీ వరకు అభిషేకం ఉండదని చెప్పారు. 9న అమ్మవారి మూల నక్షత్రం సందర్భంగా వేకువజాము నుంచి సాయంత్రం వరకు అక్షరాభ్యాసాలు తప్ప మిగతా ఆర్జిత సేవలేవీ ఉండవని చెప్పారు. భక్తుల రద్దీ దృష్ట్యా వీఐపీ పాస్‌లను అనుమతించమని పేర్కొన్నారు. 11,12,13 తేదీల్లో ఆలయంలో చండీహోమం నిర్వహించబోమని తెలిపారు. 9వ తేదీన దసరా రోజున ఉదయం 10 గంటల తర్వాత అక్షరాభ్యాసాలు చేయిస్తామని చెప్పారు.

ఆత్మరక్షణకు ప్రాధాన్యమివ్వాలి

వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ ఆత్మరక్షణకు తగిన ప్రాధాన్యమివ్వాలని, ఇందుకు కరాటే వంటి యుద్ధవిద్యను నేర్చుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ గంద్రత్ ఈశ్వర్ అన్నారు. చుక్క ధర్మరాజ్ స్మారకార్థం నిర్మల్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన జాతీయస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలను ప్రారంభించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన దాదాపు 1,200 మంది క్రీడాకారులు పలు విభాగాల్లో పోటీపడ్డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే కరాటేలో శిక్షణ పొందడం వల్ల మానసికంగా, శారీరకంగా చురుకుగా తయారవుతారన్నారు. వచ్చిన క్రీడాకారులందరినీ అభినందించారు. అనంతరం పోటీలు జరిపి విజేతలకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. న్యాయనిర్ణేత రాపోలు సుదర్శన్, వైద్యుడు ఉప్పు కృష్ణంరాజు, తేజేందర్ సింగ్, కొండాజి శ్రీకాంత్, భూషణ్, స్వామి, సాయికృష్ణ, మృణాళిని తదితరులు పాల్గొన్నారు.

పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

ఉత్సాహంగా చదరంగం పోటీలు

ఆదిలాబాద్ క్రీడావిభాగం: జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి అండర్-15 బాలబాలికల చదరంగం పోటీలు ఉత్సాహంగా సాగాయి. ముఖ్య అతిథిగా జిల్లా గిరిజన క్రీడల అధికారి కె.పార్థసారథి హాజరై మాట్లాడుతూ.. మనిషి జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు చదరంగం ఆట ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఎంపికైన విద్యార్థులు అక్టోబరు 28న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. పోటీల నిర్వాహకుడు నన్నపు స్వామి, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, పీఈటీలు వినోద్, సాయి, నాగిరెడ్డి, కృష్ణచైతన్య తదితరులు ఉన్నారు.

చదరంగం ఆటలో బాలికలు

ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉంటేనే చదువుకోగలుగుతారు. అప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం విద్యార్థుల్లోని మానసిక, శారీరక లోపాలతోపాటు అభ్యసన లోపాలు గుర్తించి వైద్యం అందిస్తే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుంది. ఇందులో భాగంగా లోపాలు గుర్తించి బాధిత విద్యార్థులకు సరైన వైద్యం అందించాలనే లక్ష్యంతో 'ప్రశస్త్' అనే ప్రత్యేక యాప్‌ను విద్యాశాఖ రూపొందించింది. అయితే ఉపాధ్యాయులే తమ దగ్గర చదువుకుంటున్న పిల్లలను నేరుగా పరీక్షించి వారిలోని లోపాలను ఇందులో నమోదు చేయనున్నారు. వీటి ఆధారంగా అధికారులు బాధిత విద్యార్థులకు సరైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోనున్నారు.

-న్యూస్‌టుడే, దండేపల్లి, బేల

ఆరోగ్య 'ప్రశస్త్'

● విద్యార్థుల్లోని లోపాల గుర్తింపునకు ప్రత్యేక యాప్

నమోదు ఇలా..

ముందుగా అన్ని పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ చరవాణిలో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఉపాధ్యాయులు తమ పేరు, పని చేస్తున్న పాఠశాల, మొబైల్ సంఖ్య, ఐడీ తదితర వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. ఆ తర్వాత విద్యార్థుల పేర్లు, ఒక్కో విద్యార్థిని పరీక్షించి వివరాలు నమోదు చేస్తారు.

64 ప్రశ్నలు

ఉపాధ్యాయులు తమ చరవాణిలో విద్యార్థులకు సంబంధించి 64 ప్రశ్నలుంటాయి. వీటికి సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది.

పార్ట్ 1లో

శిక్షణ పూర్తయిన దగ్గర నుంచి అక్టోబరు 26 వరకు కొనసాగనుంది. ఈ యాప్‌లో ఉండే విద్యార్థికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. బోధన సమయంలో విద్యార్థులను పరిశీలించాలి. శారీరక, మానసిక సమస్యలతోపాటు బాగా చదువుతున్నాడా, అక్షరాలు గుర్తు పడుతున్నాడా, నత్తిగా మాట్లాడటం, చిన్న చిన్న విషయాల్లో సైతం వెనుకబడి ఉంటున్నాడా తదితర అంశాలు గమనించి నమోదు చేయాలి.

విద్యార్థుల నమోదుపై శిక్షణ పొందుతున్న రిసోర్స్‌పర్సన్లు

పార్ట్ 2లో

అక్టోబరు 27 నుంచి నవంబరు 14 వరకు దీన్ని కొనసాగిస్తారు. ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు బోధించే ఉపాధ్యాయులు లోపం ఉన్న వారిని గుర్తించి పరిశీలిస్తారు. వైద్యులకు నివేదిస్తారు. దీని ఆధారంగా వైద్యులు అవసరమైన చికిత్సలు అందిస్తారు.

పకడ్బందీగా అమలు

ఎస్.యాదయ్య, జిల్లా విద్యాధికారి, మంచిర్యాల

ప్రశస్త్ యాప్‌ను పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇందుకోసం ఉపాధ్యాయులందరూ తమ విద్యార్థులు వివరాలు నమోదు చేసేలా అవగాహన కల్పిస్తున్నాం.

శిక్షణ పూర్తి :

ఇందుకోసం ప్రతీ మండలానికి ఒక రిసోర్స్‌పర్సన్‌ను ఎంపిక చేశారు. వీరికి జిల్లాల కేంద్రాల్లో ఇప్పటికే శిక్షణ అందజేశారు. వీరు మండల, కాంప్లెక్స్ కేంద్రాల్లో ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులకు అవగాహన కల్పించి వివరాలు నమోదు చేసేలా చూడాలి.

ఉమ్మడి జిల్లాలో వివరాలు

ఆదిలాబాద్	1,432 / 1,25,280
కుమురంభీం	1,248 / 85,970
మంచిర్యాల	1,044 / 1,04,387
నిర్మల్	1,034 / 1,11,836

● జిల్లా ● పాఠశాలలు ● విద్యార్థులు

మూడో వర్గానికి ఇక గుర్తింపు

● ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ట్రాన్స్‌జెండర్‌గా గుర్తింపు పొందిన వారు తాము ఏ జెండర్‌గా గుర్తించుకుంటున్నారో అది పొందే హక్కు ఉంటుంది. ఇందుకోసం దరఖాస్తు చేసేందుకు కేంద్రం ట్రాన్స్‌జెండర్ నేషనల్ పోర్టల్ (http:///transgender.dosje.gov.in)ను ప్రవేశపెట్టింది. ఆధార్, పాస్‌పోర్టు సైజు ఫొటోతో దరఖాస్తు చేసుకోవాలి. అది నేరుగా సంబంధిత జిల్లా కలెక్టర్ లాగిన్‌కు వెళ్తుంది. అక్కడి నుంచి మహిళా శిశు సంక్షేమ శాఖలోని సీడీపీవోలకు పంపిస్తారు. క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి అర్హులైతే ఆమోదించి కలెక్టర్‌కు నివేదిస్తారు. అనంతరం గుర్తింపు కార్డు జారీ చేస్తారు.

ఆసిఫాబాద్, న్యూస్‌టుడే :

ఏళ్లుగా ట్రాన్స్‌జెండర్లు సమాజంలో వివక్షకు గురవుతున్నారు. సరైన ఉపాధి అవకాశాలు దొరకక నగరాలు, పట్టణాల్లో భిక్షాటన చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇలాంటి వారికి గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం గుర్తింపు కార్డుల జారీకి ఉపక్రమించింది. గత ప్రభుత్వ హయాంలో ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) చట్టం-2019 తీసుకొచ్చినా.. చాలా మందికి దీనిపై సరైన అవగాహన లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి గుర్తింపు కార్డులున్న వారికి స్వయం ఉపాధి కోసం శిక్షణలు, ఆర్థికసాయం, వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టింది. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోనే వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ ద్వారా వీరి బాగోగులు చూస్తున్నారు.

ట్రాన్స్‌జెండర్‌కు గుర్తింపు పత్రం అందిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి రవికుమార్

జిల్లాల వారీగా కార్డులు ఇలా..

	జిల్లా	జారీ చేసిన కార్డులు	పరిశీలనలో ఉన్నవి
కుమురంభీం	24	10	
నిర్మల్	15	32	
ఆదిలాబాద్	23	07	
మంచిర్యాల	15	01	

ఆర్థిక పునరావాస పథకంతో ప్రయోజనాలు..

సాధారణంగా ట్రాన్స్‌జెండర్లకు ఇళ్లు అద్దెకిచ్చేందుకు చాలా మంది నిరాకరిస్తుంటారు. పనిలో చేర్చుకునేందుకు వెనుకడుగు వేస్తుంటారు. అధికారికంగా కార్డు జారీ కావడంతో.. సమాజంలో వారికి ఓ గుర్తింపు వస్తుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందొచ్చు. వారితో భిక్షాటన మాన్పించి స్వయం ఉపాధితో గౌరవప్రద జీవనం సాగించేలా 'ఆర్థిక పునరావాస పథకం' అమలు చేస్తున్నారు. కుట్టు, అల్లికలు, ఫ్యాషన్, ఎంబ్రాయిడరీ, మొబైల్ రిపేరింగ్, ఆరోగ్య సేవలపై.. ఇలా వారికిష్టమైన రంగాల్లో రాణించేలా శిక్షణ ఇచ్చేలా చూస్తున్నారు. ప్రభుత్వ ప్రైవేటు కొలువుల్లోనూ వివక్ష లేకుండా ఉంటుంది. ఇప్పటికే ఈ పథకం కింద కుమురంభీం జిల్లాకు కేటాయించిన లక్ష్యం మేరకు.. ఇద్దరికి రూ.50 వేల చొప్పున కలెక్టర్ చెక్కులు అందించారు. జిల్లాలో ఇప్పటి వరకు 24 మందికి గుర్తింపు కార్డులు అందుకోగా.. మరో 10 మంది దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలో ఇలాంటి వారు సుమారు 70-80 మంది వరకు ఉండవచ్చని అధికారుల అంచనా. కానీ సరైన అవగాహన లేక దరఖాస్తులు చేసేందుకు ముందుకు రావడం లేదని తెలుస్తోంది.

రూ.50 వేలతో చిరు వ్యాపారం

- సౌజన్య, ట్రాన్స్‌జెండర్, కాగజ్‌నగర్

స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం రూ.50 వేలు ఆర్థిక సాయం అందించింది. దీంతో చిన్న కిరాణా కొట్టు పెట్టుకున్నాం. ఈ నిధులు దేనికీ సరిపోవడం లేదు. ఇంకొస్త పెంచి ఇస్తే బాగుంటుంది. మరింత మందికి సాయం అందించి ఉపాధి చూపాలి.

వైద్య సేవలకు మైత్రీ ట్రాన్స్‌క్లినిక్‌లు..

చర్మ, సుఖ వ్యాధులు.. వివిధ ఆరోగ్య సమస్యలు ఎదురైనపుడు కొందరు వైద్యులు సేవలందించేందుకు వెనుకడుగు వేస్తున్నారని ట్రాన్స్‌జెండర్లు ఆసుపత్రులకు వెళ్లేందుకు ఇష్టపడటం లేదని తెలిసింది. ఇలాంటివి అధిగమించేందుకు ప్రతి జిల్లాలో మైత్రీ ట్రాన్స్‌క్లినిక్‌లను ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో వారానికి ఒక రోజు వైద్య సేవలు, కౌన్సెలింగ్ ఇచ్చేలా కార్యాచరణ సిద్ధం చేశారు. ట్రాన్స్‌జెండర్‌కే ఆరోగ్య సేవలపై శిక్షణ ఇచ్చి వీటిలో నియమించనున్నారు. ఒక ప్రత్యేక వైద్యుడిని నియమించేలా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో దీని కోసం ప్రత్యేక గదిని కేటాయించారు. త్వరలో సీఎం అన్ని జిల్లాలో వర్చువల్ విధానంలో వీటిని ప్రారంభిస్తారని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

- పి.రవికుమార్, జిల్లా ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి

ట్రాన్స్‌జెండర్లు పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకుంటే వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ ద్వారా పరిశీలించి కలెక్టర్‌కు నివేదిస్తాం. కార్డు జారీ అయితే ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందొచ్చు. వీటిని సద్వినియోగం చేసుకోవాలి.

అలా చూస్తారు.. ఇలా చిత్రిస్తారు

జీఆర్ అంబేడ్కర్ చిత్రం

నిర్మల్ గ్రామీణం, న్యూస్‌టుడే: చిత్రాలు గీయడం అందరికి సాధ్యం కాదు. కొందరు వెన్నతో పెట్టిన విద్యగా అలవోకగా చిత్రిస్తారు. ఆ కోవలోనే నిర్మల్ పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన యువ చిత్రకారిణిగా దుమ్మ శ్రావణి రాణిస్తున్నారు. చిన్నప్పటి నుంచి రాత పుస్తకాల్లో బొమ్మలు వేయడం ఆమెకు అలవాటుగా మారింది. ఏదైనా చిత్రం కన్పిస్తే అచ్చుగుద్దినట్లు బొమ్మగీసేస్తారు. బీఆర్ అంబేడ్కర్, అబ్దుల్ కలాం, మహాత్మాగాంధీ, భగత్‌సింగ్, స్వామి వివేకానందుడు వంటి మహనీయుల చిత్రాలను పెన్సిల్‌తో గీశారు. నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, తదితరుల చిత్రాలు సైతం అలవోకగా గీస్తూ మెప్పిస్తున్నారు. ఫొటోలు చూసి అలాగే ఉన్నది ఉన్నట్లు గీస్తారు. ఇంటి గోడలపై నెమలి, పువ్వులు, ప్రకృతి అందాలు, గోడలపై అల్లికలతో ఆకృతులు అనేక రకాల చిత్రాలు రంగు పెన్సిల్‌తో గీస్తున్నారు. జన్మదినాలు, వివాహాది శుభకార్యాలకు బహుమతులు ఇచ్చే వారు శ్రావణికి ముందు చెబితే ఎలాంటి చిత్రాన్ని అయినా పెయింటింగ్ చేసి ఇస్తున్నారు. ఆమె చేతి నుంచి రూపుదిద్దిన చిత్రాలు చూసిన పలువురు అభినందిస్తున్నారు.

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిత్రం

నెమలిని చిత్రిస్తున్న యువ చిత్రకారిణి శ్రావణి

EENADU eClassifieds

BUSINESS SERVICES

SAREES

మావళ్ల కంచి, ఆదరి, ధర్మవరం, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, నారాయణపేట, అన్ని రకముల పట్టు చీరలు & బెనారస్, కలకత్తా, సూరత్ ఫ్యాన్సీ చీరలు హోల్‌సేల్‌గా లభించును. Hyd, మియాపూర్ ఆల్విన్ కాలనీ. ✆ 7396099834.

JOBS

Wanted: Sales Executive (Experience & Fresher also), Technician ITI Diesel Mechanical (For Good Salary Experience in Automobiles), Spare Parts Incharge (Experience), Service Advisors - 02 (Experience). From Prakash Hyundai Car Showroom, Mancherial Branch Gadderagadi, Contact numbers: For Sales: 88666 36885, 90149 40949, For Service: 99632 16395, 85558 49696.

త్రిమతి హాస్టల్ హైదరాబాద్ నందు పుస్తులను/ పేషంట్స్ను మాసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 18k. ✆ 91609 00024, 96404 00073.

Book Your 5 Lines Classified Advertisement for
B & W Rs. 300/- Only
Colour Rs. 350/- Only
GST 5% Applicable in Classifieds on any day
For further details Contact:
Adilabad: 99590 97631
90005 66042

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99590 97631
90005 66042
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80083 42688

బాసర(ముధోల్), న్యూస్‌టుడే: బాసర ఆర్జీయూకేటీలోని ఓ విద్యార్థి తాను ఇంటికి వెళ్లడానికి బ్రేక్‌పాస్ ఇవ్వడం లేదని ఏకంగా డయల్ 100కు ఫోన్ చేశాడు. బాసర పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని విశ్వవిద్యాలయం అధికారులతో మాట్లాడారు. దసరా పండగకు రెండు రోజుల్లో అందరికీ సెలవులు ఇస్తామని, ఇప్పుడు ఇవ్వడం కుదరని వారు చెప్పారు. ఇదే విషయాన్ని విద్యార్థికి పోలీసులు వివరించారు.

బ్రేక్‌పాస్ ఇవ్వడం లేదని డయల్ 100కు విద్యార్థి ఫోన్

నేటి నుంచి ఓటరు నమోదు ప్రక్రియ

ఈనాడు, కరీంనగర్:

● పట్టభద్రులు, ఉపాధ్యాయ మండలి సమరం

విభాగం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
ఉపాధ్యాయ	15,892	7,322	-	23,214
పట్టభద్రులు	1,35,218	61,077	26	1,96,321

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఓటరు నమోదు ప్రక్రియ సోమవారం ప్రారంభం కానుంది. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో ప్రస్తుతం 15 జిల్లాలున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో ఇప్పటికే కలెక్టర్లు నమోదుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో ఓటరుగా నమోదు చేసుకొనే అవకాశముంది. డిగ్రీ ఉత్తీర్ణులైన వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో, స్కూల్ అసిస్టెంట్, జేఎల్‌లు(జూనియర్ లెక్చరర్లు), డీఎల్‌లు(డిగ్రీ లెక్చరర్లు), యూడైస్‌లో నమోదైన ప్రైవేటు పాఠశాలల్లోని టీచర్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడానికి అవకాశం ఉంటుంది.

డిసెంబరు 30న తుది జాబితా

ప్రస్తుతం ఈ స్థానం నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీగా జీవన్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కె.రహోత్తమ్‌రెడ్డి కొనసాగుతున్నారు. వచ్చే ఏడాది మార్చి 29తో వీరి పదవీ కాలం ముగియనుంది. ఈ ఏడాది నవంబరు మొదటి వారం నాటికి కొత్త ఓటరు జాబితాను రూపొందించాలని ఎన్నికల సంఘం విధి విధానాలను జిల్లాలకు పంపించింది. సెప్టెంబరు 30 నుంచి నవంబరు 6 వరకు ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగనుంది. సవరణలు, ఆక్షేపణలకు గడువు ఇచ్చి డిసెంబరు 30న తుది ఓటరు జాబితా వెల్లడించనున్నారు.

కొత్తగా నమోదు చేసుకోవాల్సిందే

దాదాపు అయిదేళ్ల కిందట ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఓటు వేసిన వారంతా తిరిగి కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలి. అప్పుడు ఓటేసినా.. వేయకున్నా ఇప్పుడు మళ్లీ కొత్త జాబితానే అధికారులు రూపొందిస్తారు. దీని ప్రకారమే త్వరలో జరిగే ఎన్నికల్లో ఓటు వేసే అవకాశాన్ని కల్పిస్తారు. 2019 మార్చిలో జరిగిన ఎన్నికలతో పోలిస్తే ఈ సారి ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశముంది. గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ఎక్కువ ఓటర్లున్నారు. ఈ సారి 15 జిల్లాల పరిధిలో పట్టభద్రులతో పాటు ఉపాధ్యాయ ఓటును నమోదు చేసుకోవాలి. ఫారమ్-18 ద్వారా వివరాలు నమోదు చేసి నీతావో తెలంగాణ వెబ్‌సైట్‌లో పొందుపర్చాలి. డిగ్రీ మార్కుల మెమోతో పాటు ఆధార్ సహా ఇతర పత్రాలను జోడించాలి. పత్రాలను తహసీల్దార్ కార్యాలయాల్లో అందజేయాలి. 2021 నవంబరులోగా డిగ్రీ పూర్తి చేసిన వారు పట్టభద్రుల స్థానానికి ఓటు నమోదు చేసుకోవచ్చు. మరోవైపు ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ చేసేవారు కూడా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి నమోదుకు శ్రీకారం చుడుతున్నారు.

వైద్యం వికటించి వివాహిత మృతి

శ్రీలత

నస్పూర్, న్యూస్‌టుడే: పీఎంపీ వైద్యం వికటించి ఓ మహిళ మృతి చెందిన ఘటన ఆదివారం మంచిర్యాల జిల్లాలో చోటు చేసుకుంది. ఎస్సై సుగుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. నస్పూర్ పురపాలిక నాగార్జునకాలనీలోని సింగరేణి క్వార్టర్‌లో నివాసం ఉండే చింతం రాజు భార్య శ్రీలత(24)కు శుక్రవారం జ్వరం వచ్చింది. జ్వర తీవ్రత ఎక్కువ కాగా రాపల్లి గ్రామానికి చెందిన ప్రశాంత్ మూడేళ్లుగా స్థానికంగా పీఎంపీగా ప్రాక్టీస్ చేస్తుండగా శనివారం అతడిని పిలిచాడు. మొదట ఆమెకు సెలైన్ ఎక్కించాడు. చలి తీవ్రత ఎక్కువ కావడంతో మధ్యలోనే సెలైన్ తొలగించి ఓ ఇంజక్షన్ ఇచ్చాడు. వైద్యం వికటించి ఆమె వాంతులు, మల, మూత్ర విసర్జన చేసుకోవడంతో భర్త మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్, అక్కడి నుంచి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం బ్రెయిన్‌డెడ్ అయినట్లు వైద్యులు ప్రకటించారు. అనంతరం మృతి చెందారు. ఈ మేరకు పీఎంపీ వైద్యుడు ప్రశాంత్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు.

కుమార్తె పుట్టిన రోజున..

వీరి అయిదేళ్ల కుమార్తె అన్విత పుట్టిన రోజు శనివారం కావడంతో సంతోషంగా జన్మదిన వేడుకలు జరుపుకోవాలనుకున్నారు. అంతలో మృతి చెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

(c) eenadu

బెదోడలో ఆశాజనంగా కంది పంట

మొలకెత్తిన ఆశల విత్తు

బేల, న్యూస్‌టుడే : భారీ వర్షాలు, పెన్‌గంగ వెనుక జలాలు చేతికొచ్చిన పంటలను దెబ్బతీశాయి. కాత, పూత దశలో ఉన్న పంటలు సాగుకు పనికి రాకపోవడంతో వాటిని తొలగించిన అన్నదాతలు కంది వేశారు. అవి మొలకెత్తడంతో వారిలో ఆశలు చిగురించాయి. మరికొంత మంది శనగలు, మినుములు సాగు చేశారు. బెదోడ రైతు విలాస్ బాలేరావుకు చెందిన 5 ఎకరాల పత్తి పంట వరదపాలు కావడంతో ఇటీవల కంది వేశారు. ప్రస్తుతం పంట ఆశాజనకంగా ఉందని ఆయన తెలిపారు.

భాజపా సభ్యత్వ నమోదు

సోనాల(బోథ్): బోథ్ మండలం సోనాలలో ఆదివారం భాజపా జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పర్యటిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామానికి చెందిన హరీశ్ అనే కార్యకర్త ఇంట్లో మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. రైల్వే కమిటీ సభ్యుడు జి.వి.రమణ, నాయకులు తుకారాం, సుభాష్, రాజేశ్వర్, జుగదిరావు, పోతన్న, రమేష్, గంగాధర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్, కార్యదర్శి రంజిత్, ఓబీసీ మోర్చా నియోజకవర్గ అధ్యక్షుడు తూము సూర్యం పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, నాయకులు

సురక్షిత నీటి సరఫరాపై దృష్టి

దూరం కానున్న ఇక్కట్లు

న్యూస్‌టుడే, ఆదిలాబాద్ గ్రామీణం:

జిల్లాలో పైపులైన్లు పగిలి నీరు కలుషితమై ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. నీరు కూడా వృథా అవుతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు పలుచోట్ల పైపులు తేలి వాహనాల రాకపోకలతో దెబ్బతింటున్నాయి. వాటి మరమ్మతుల్లో జాప్యం ఏర్పడటంతో ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. గ్రామాల్లో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది.

తాగునీటి నాణ్యత పరిశీలనతో పాటు బోర్లు, మోటార్లు పాడైతే అదేరోజు మరమ్మతులు జరిగేలా, పైపులైన్ల లీకేజీలను అరికట్టేలా గ్రామ మంచినీటి సహాయకులను నియమిస్తోంది. ఇందులో భాగంగా ప్రతి గ్రామానికి ఒకరు(మేజరు పంచాయతీలకు ఒకరి కంటే ఎక్కువ) బహుళ నైపుణ్యం కలిగిన కార్మికుల(మల్టీ స్కిల్డ్ వర్కర్స్)ను ఎంపిక చేసి శిక్షణ ఇస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'నల్ జల్ మిత్ర' పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. సురక్షిత నీటిని అందించడంతో పాటు మిషన్ భగీరథ నీటిపై ప్రజల్లో నమ్మకం పెంచేలా కృషి చేస్తోంది.

నాలుగు రోజుల పాటు శిక్షణ

జిల్లాలో విడతల వారీగా ఎంపిక చేసిన మంచినీటి సహాయకులకు మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో శిబిరాలు ఏర్పాటు చేసి నాలుగు రోజులు శిక్షణ అందిస్తున్నారు. నైపుణ్యం కలిగిన వారిని మాస్టర్ ట్రైనీలుగా గుర్తించి హైదరాబాద్‌లో ప్రత్యేక తర్ఫీదు అందించారు. ఆయా అంశాలలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనీలు మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో మంచినీటి సహాయకులకు అవగాహన కల్పిస్తున్నారు.

చేతిపంపుల మరమ్మతులపై మంచినీటి సహాయకులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

అవగాహన ఇలా..

నాలుగు రోజుల శిక్షణ శిబిరంలో మొదటి రోజు చేతిపంపులు, బోర్ల మరమ్మతులు, రెండో రోజు సింగిల్, త్రీఫేజ్ మోటారు, ప్యానెల్ బోర్డుల మరమ్మతులు, పంపుసెట్లకు విద్యుత్తు సరఫరా, విడిభాగాలు మూడో రోజు హెచ్‌హెచ్‌సీ నల్లాల మరమ్మతులు, పైపులైన్ల లీకేజీల మరమ్మతులు, కొత్తవి అమర్చుట, నాలుగో రోజు నీటి నాణ్యత పరీక్షలు, నీటి పరీక్షల కిట్లపై అవగాహన కల్పిస్తున్నారు.

పకడ్బందీగా అమలు చేస్తే సత్ఫలితాలు

గ్రామాల్లోని మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయకపోవడం, పైపులైన్ల లీకేజీలతో నీరు కలుషితమవుతోంది. మరమ్మతులకు గురైతే సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. అత్యవసరంలో గ్రామ పంచాయతీలే స్వయంగా వీటి మరమ్మతులు చేసుకునేలా గ్రామానికో మంచినీటి సహాయకున్ని నియమించి ప్రత్యేక శిక్షణ ద్వారా సుశిక్షితుడిగా తీర్చిదిద్దుతున్నారు. శిక్షణ పొందిన మంచినీటి సహాయకులు నెలలో మూడు సార్లు ట్యాంకులను శుభ్రం చేయడం, నీటి సరఫరాలో అవసరమైన మరమ్మతులు చేయడంతో పాటు గ్రామస్థుల సమక్షంలో పరీక్షలు చేయనున్నారు.

గ్రామ స్థాయిలోనే సమస్యల పరిష్కారం

మంచి నీటి సహాయకులకు శిక్షణ శిబిరంలో మాస్టర్ ట్రైనీలతో ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నాం. శిక్షణ పొందిన వారు సరఫరాలోని అత్యవసర సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరిస్తారు. జిల్లాలో నాలుగు విడతలుగా.. నాలుగు రోజుల శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నాం. అక్టోబరు 19 వరకు ఈ శిబిరాలు కొనసాగుతాయి. సురక్షిత నీటిని అందించడంతో పాటు నిరంతర నీటి సరఫరాకు ఈ శిక్షణ దోహదం చేయనుంది.

- సురేష్, జిల్లా మిషన్ భగీరథ అధికారి

ఎవరిదీ నిర్లక్ష్యం!

పట్టణంలో నిత్యం రహదారులపై పశువులు సంచరిస్తూ, ఎక్కడికక్కడ గుంపులుగా ఉంటున్నాయి. వాహనదారులు వీటిని ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారు. మరోవైపు పశువులు సైతం గాయాల పాలవుతున్నాయి. ప్రధానంగా రాత్రి వేళల్లో ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. పశువుల యజమానులతో పాటు అధికారుల నిర్లక్ష్యమే కారణమంటున్నారు పట్టణవాసులు. శుక్రవారం రాత్రి ఎన్‌టీఆర్ కూడలిలో పడుకున్న రెండు గేదెలపై నుంచి బస్సు వెళ్లడంతో అవి చనిపోయాయి. ఒకవేళ ద్విచక్ర వాహనంపై వస్తూ వీటిని ఢీకొంటే వాహనదారులు కిందపడి గాయాల పాలయ్యేవారు. **- ఈనాడు, ఆదిలాబాద్**

బస్సు ఢీకొనడంతో చనిపోయిన గేదెలు, (ఇన్‌సెట్‌లో) కూడలి మధ్యలో చీకట్లో గేదెల గుంపు

అక్టోబరు 8న మాల సంఘం ఎన్నికలు

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే : మాల సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ ఎన్నికలను అక్టోబరు 8న నిర్వహించనున్నట్లు ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్లు అశోక్, సుభాష్ వెల్లడించారు. ఆదివారం పట్టణంలోని సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కోశాధికారి, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకునేలా ప్రణాళికలు తయారు చేసి అభ్యర్థులకు గుర్తులను కేటాయించినట్లు పేర్కొన్నారు. 8న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు పోలింగ్ ఉంటుందని, మధ్యాహ్నం 3కు ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడిస్తామని వివరించారు. సభ్యులు చిన్నన్న, రవి, రమేష్, వినోద్, విశ్వనాథ్, భూమన్న పాల్గొన్నారు.

శిథిలావస్థలో గద్దెలు

ఆనవాలు కోల్పోయిన సీసీరోడ్డు

అధ్వానంగా పనులు

గ్రామంలో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలకు ఇబ్బందులు ఉండకూడదనే లక్ష్యంతో గత ప్రభుత్వం శ్మశాన వాటిక నిర్మాణాలను చేపట్టింది. కానీ గుత్తేదారుల, అధికారుల నిర్లక్ష్యం కారణంగా తూతూ మంత్రంగా పనులు చేపట్టి మమ అనిపించారు. ఇచ్చోడ మండలం తలమడ్రిలో నిర్మించిన శ్మశానవాటికే ఇందుకు నిదర్శనం. ఇక్కడ నిర్మించిన గదులు, దహన సంస్కారాలు నిర్వహించే గద్దెలు అధ్వానంగా మారాయి. చుట్టూ నీరు చేరి అపరిశుభ్రంగా మారింది. సీసీ రోడ్డు పూర్తిగా ఆనవాలు కోల్పోతోంది. పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి.

- న్యూస్‌టుడే, ఇచ్చోడ

పేద కుటుంబానికి చేయూత

తలమడుగు, న్యూస్‌టుడే : పల్లి(బి) గ్రామానికి చెందిన రేణుక ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబానికి జడ్పీటీసీ మాజీ సభ్యుడు గోక గణేష్‌రెడ్డి రూ.5 వేలు సాయం అందించారు. ప్రతాప్, సోమన్న, విఠల్, లింగారెడ్డి, గంగన్న, రావుల నారాయణ, బాబురావు, రాజన్న తదితరులున్నారు.

ఒకరికి పాముకాటు.. రిమ్స్‌కు తరలింపు

జైనథ్, న్యూస్‌టుడే : జైనథ్ మండలంలోని దీపాయిగూడకు చెందిన మనోహర్ ఆదివారం మధ్యాహ్నం చేనులో పని చేస్తుండగా పాము కాటుకు గురయ్యాడు. స్థానికులు అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో 108 వాహన పైలెట్ సాయికిరణ్, ఈఎంటీ కార్తీక్‌సింగ్‌లు ప్రథమ చికిత్స అందించి రిమ్స్‌కు తరలించారు.

అ'పూర్వ' సమ్మేళనం

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే : బేల మండలం సాంగిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-05 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఒకచోట చేరి సందడి చేశారు. ఆదివారం ఆదిలాబాద్ పట్టణ శివారులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు సామ రూపేష్‌రెడ్డి, నగేష్, జైపాల్, నవనీత్‌రెడ్డి, అరుణ్, అమరేందర్, కవిత, శరణ్య, శాలిని, లలిత, మనీషా, అర్చన తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రైతు ఉత్పాదక జిన్నింగ్‌లో రూ.1.62 కోట్ల వ్యాపారం

ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే : ఇంద్రవెల్లి రైతు ఉత్పాదక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి జిన్నింగ్ మిల్లులో జనవరి నుంచి ఇప్పటి వరకు రూ.1.62 కోట్ల వ్యాపారం జరిగిందని ఛైర్మన్ మెస్రం జంగుబాబు, ప్రధాన కార్యదర్శి పెందూర్ భగవంత్‌రావులు రైతులకు తెలిపారు. ఆదివారం రైతు ఉత్పాదక సంఘం 8వ వార్షికోత్సవాన్ని జిన్నింగ్ మిల్లులో నిర్వహించారు. సంఘంలో సభ్యులుగా చేరిన రైతులను ఉద్దేశించి గతేడాది జరిగిన వ్యాపార లావాదేవీలు, సిబ్బంది వేతనాలు, బ్యాంకులో తీసుకున్న రుణానికి చెల్లించిన వడ్డీని వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నాబార్డు రైతు ఉత్పాదక సంఘానికి రూ.6.50 లక్షల రాయితీతో బొలెరో వాహనం సమకూర్చిందన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత సంఘానికి రూ.15 లక్షలు రాయితీ మంజూరు చేశారని గుర్తు చేశారు. జిన్నింగ్‌లో షెడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి తీర్మానించారు. రూ.44.55 లక్షల విలువైన ఎరువులు, విత్తనాలను రైతు ఉత్పాదక సంఘం ద్వారా విక్రయించామని.. ఈ సంఘం ద్వారా రూ.57.50 లక్షల విలువైన కందులను కొనుగోలు చేసినట్లు వివరించారు. ఈ రెండింటి ద్వారా సంఘానికి రూ.1.25 లక్షల నికర లాభం వచ్చిందని వివరించారు. ఎండీ రౌఫ్ నిలేష్, సీఈఓ కమలాకర్, రైతులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

పెంచికల్‌పేట్, న్యూస్‌టుడే: మండల కేంద్రం మీదుగా అక్రమంగా తరలిస్తున్న పశువులను పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై కొమురయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం పెంచికల్‌పేట్ ప్రధాన రహదారిపై నాలుగు వాహనాల్లో 36 పశువులను ఎలాంటి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. విచారణలో బెజ్జూర్ నుంచి జగిత్యాల జిల్లాలోని రాజారాంపల్లి పశువుల సంతకు తరలిస్తున్నట్లు తెలిసిందన్నారు.

హైదరాబాద్‌కు తరలిన ఫొటోగ్రాఫర్లు

బోథ్, న్యూస్‌టుడే : అదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఫొటోగ్రాఫర్లు ఆదివారం హైదరాబాద్‌కు ప్రత్యేక వాహనాలలో తరలివెళ్లారు. ఫొటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి నూతన కమిటీ ఏర్పాటు సమావేశంలో భాగంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు వెళ్లామని ఫొటోగ్రాఫర్లు పేర్కొన్నారు. బూస లక్ష్మణ్, గణేశ్, కుశాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

భీమారం, న్యూస్‌టుడే : విద్యార్థులు చదువుల్లో రాణిస్తూనే క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి పిలుపునిచ్చారు. కేయూ పరిధిలోని అంతర్ కళాశాలల పురుషుల రెండ్రోజుల క్రీడా పోటీలు ఆదివారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం భీమారంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో ప్రారంభమయ్యాయి. రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డి జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల పరిధిలోని 34 కళాశాలల నుంచి 800 మంది క్రీడాకారులు హాజరయ్యారు. టేబుల్ టెన్నిస్, షటిల్, బ్యాడ్మింటన్, చెస్, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు.

కిట్స్ క్రీడా మైదానంలో కవాతులో ఉట్నూరు విద్యార్థులు







ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
కోయిల తన గానం మరిచిన, నెమలి తన నాట్యం మరిచిన కవి తన కలాన్ని మరిచిన ... మిమ్మల్ని మేము మరువము మా నేస్తమా !
30.09.2024 న ఉద్యోగ విరమణ పొందుతున్న మా మిత్రులు FWF సలహాదారులు
శ్రీ ఇదాపు పోశెట్టి గారికి హార్దిక శుభాకాంక్షలు.
శ్రీమతి & శ్రీ ఇదాపు గంగమ్మ - పోశెట్టి
MEO, Boath, PGHM, ZPSS
కనుగుట్ట, మం॥ బోథ్
ఫ్రెండ్స్ వెల్ఫేర్ ఫోరం - సోనాల
A. జీవన్‌రెడ్డి (Rtd. PGHM), అధ్యక్షులు
G. సాయన్న (TGSRTC) ప్రధాన కార్యదర్శి
M. సత్యనారాయణరెడ్డి (SA) పోషలే ట్టీపీ. ఉపాధ్యక్షులు
R. మధుసూదన్ S.A. పోషలే ట్టీపీ. (ఖాళ కార్యదర్శి)
D. అశోక్ కుమార్ SA. పోషలే ట్టీపీ. ఆడిటర్
G. రమేష్ SA. మాథ్స్, ఆడిటర్
C. సదానందం EX. సర్పంచ్, సలహాదారులు
G. నారాయణ LIC అడ్వైజర్, సలహాదారులు
సభ్యులు
C. చందర్ సింగ్ SA, హిందీ
S. యోగానంద స్వామి Rtd. SA. తెలుగు
R. ద

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)

ఆదిలాబాద్: 91541 18155
ఇచ్చోడ: 94935 57309
బోథ్: 91548 46671
ఉట్నూరు: 94410 86640

న్యూస్‌టుడే, జైనథ్

? గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. రోడ్డుపై వచ్చిపోయే వారిని కరుస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. చిన్న పిల్లల వెంటపడుతున్నాయి. కుక్కల బెడద లేకుండా చేయాలి.
- కరుణాకర్‌రెడ్డి, దీపాయిగూడ

✔ గ్రామం నుంచి కుక్కలను తరలించేస్తాం. కుక్కల బెడద లేకుండా చేస్తాం. **- మహేందర్, కార్యదర్శి, దీపాయిగూడ**

న్యూస్‌టుడే, గుడిహత్నూర్

? మన్నూర్ పంచాయతీలో పశు వైద్యశాల లేక పశువులు వ్యాధుల బారిన పడితే రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.
- దత్తాత్రి, రైతు, మన్నూర్

✔ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటాం. **- అబ్దుల్‌హై, ఎంపీడీవో గుడిహత్నూర్**

ప్రతిభకు వేదిక.. కళా ఉత్సవ్

మంచిర్యాల విద్యావిభాగం, న్యూస్‌టుడే

గతేడాది కళాఉత్సవ్ జిల్లా స్థాయి పోటీలో నృత్య ప్రదర్శనలో విద్యార్థిని

చదువుతోపాటు కళల్లో రాణిస్తున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు భావితరాలకు సంప్రదాయ కళలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఎస్‌సీఈఆర్‌టీతో కలిసి రాష్ట్ర సమగ్ర శిక్షా అభియాన్ 2015 నుంచి ఏటా కళా ఉత్సవ్ పేరిట పలు రకాల పోటీలు నిర్వహిస్తోంది. 2024-25 విద్యాసంవత్సరానికి ఆశావహుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ముందుగా మండలస్థాయిలో పోటీలను నిర్వహించి విజేతలకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తారు. ఇక్కడ ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తారు. రాష్ట్ర స్థాయి విజేతలకు జాతీయ స్థాయిలో పాల్గొనే అవకాశం లభిస్తుంది.

ఆరు విభాగాల్లో

కళా ఉత్సవ్ పోటీలు గతేడాది వరకు 10 విభాగాల్లో నిర్వహించగా ఈ ఏడాది ఆరు కళలకు సంబంధించి మాత్రమే నిర్వహించనున్నారు. స్వర సంగీత, వాయిద్య సంగీతం, నృత్యం, థియేటర్, దృశ్యకళ, సంప్రదాయక కథ చెప్పడం వంటి అంశాలపై ప్రధానంగా పోటీలు ఉంటాయి. వీటిలో ఉప అంశాలుగా గాత్ర, వాద్య సంగీతం విభాగాల్లో హిందుస్థాని, కర్ణాటక తోపాటు ఏదైనా జానపదంలో పోటీలు నిర్వహించనున్నారు. నృత్య విభాగంలో శాస్త్రీయ నృత్యంతోపాటు దేశంలోని ఏ రాష్ట్రానికి సంబంధిన దైన జానపద నృత్యాన్ని ప్రదర్శించేందుకు అవకాశం కల్పిస్తారు. దృశ్య కళా విభాగంలో చిత్ర లేఖనం, శిల్పకళలో పోటీలు ఉంటాయి.

సంప్రదాయ బొమ్మలు, ఆటలు, నాటికలను, సంప్రదాయ కథలను ప్రదర్శించవచ్చు. గతేడాది ప్రతి విభాగంలో బాలురు, బాలికలకు ప్రత్యేకంగా పోటీలు నిర్వహించగా ఈ ఏడాది ఒక్కో విభాగంలో బాలబాలికలకు కలిపి వ్యక్తిగత, బృంద ప్రదర్శనలకు అవకాశం కల్పించారు.

9వ తరగతి నుంచి ఇంటర్ వరకు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలకు సంబంధించిన విద్యాలయాల్లో 9, 10, ఇంటర్ చదువుతున్న బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులు. మండల, జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నారు. అక్టోబరులో రాష్ట్ర స్థాయి, నవంబరులో జాతీయస్థాయి పోటీలు ఉంటాయి. జాతీయ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు రూ. 15 వేల నుంచి రూ.25 వేల వరకు నగదు ప్రోత్సాహకాలు అందించనున్నారు.

మంచి అవకాశం

- ఎస్.యాదయ్య, డీఈవో మంచిర్యాల

వివిధ కళల్లో రాణించే విద్యార్థులకు తమ ప్రతిభను చాటేందుకు కళా ఉత్సవ్ చక్కని వేదిక. ఈ మేరకు మండల, జిల్లా స్థాయి పోటీలకు ఏర్పాట్లు చేస్తున్నాం. రాష్ట్ర, జాతీయ స్థానాల్లో జిల్లా విద్యార్థులు రాణించేలా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలి.

గతేడాది మంచిర్యాల నుంచి ముగ్గురు జాతీయ స్థాయికి ఎంపిక

గతేడాది నవంబరు 15, 16వ తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి జిల్లా నుంచి ప్రథమ స్థానంలో నిలిచిన మంచిర్యాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎన్.బిందుప్రియ(9వ, జడ్పీ హెచ్‌ఎస్, ముత్యంపల్లి), జి.నరేందర్(9వ, జడ్పీ హెచ్‌ఎస్, ముత్యంపల్లి), మనీషాసన(9వ, కస్తూర్బా విద్యాలయం, మంచిర్యాల) జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. వీరితోపాటు రాష్ట్ర స్థాయిలో ఆయా విభాగాల్లో రత్న కుమార్ ద్వితీయ స్థానం, (జడ్పీ హెచ్‌ఎస్, బజార్‌హరియా బెల్లంపల్లి), అమిత్‌కుమార్ తృతీయ స్థానం(9వ, స్టేట్ హై స్కూల్, జన్నారం), జి.రత్న కన్సోలేషన్(కేజీబీవీ, బెల్లంపల్లి) స్థానాల్లో నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నారు.

2023-24 సంవత్సరంలో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న జిల్లా విద్యార్థులు

నేర వార్తలు

ద్విచక్రవాహనాల దొంగ అరెస్టు

ఆదిలాబాద్ నేర విభాగం, న్యూస్‌టుడే : పలు జిల్లాల్లో ద్విచక్ర వాహనాలను చోరీ చేసిన నిందితుడిని ఆదిలాబాద్ టూటౌన్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. టూటౌన్ సీఐ కరుణాకర్‌రావు వివరాల ప్రకారం.. నేరడిగొండ మండలం బుగ్గారం(బి) గ్రామానికి చెందిన రాథోడ్ కృష్ణ అలియాస్ భూక్యా కృష్ణ(28) కరీంనగర్, ఖానాపూర్, భైంసా(నిర్మల్ జిల్లా) కామారెడ్డి, రామాయణపేట్, ఆదిలాబాద్ పట్టణాలలో పలు ద్విచక్రవాహనాలు చోరీ చేశాడు. ఆదివారం ఆదిలాబాద్ బస్టాండ్ వద్ద సీఐ కరుణాకర్‌రావు ఆధ్వర్యంలో ఎస్‌ఐ విష్ణుప్రకాష్, ఐడీ పార్టీ, పీఎస్ పోలీసులు మదన్(హెచ్‌సీ), ఏ.సంజీవ్, బి.నరేష్, సుధాకర్‌రెడ్డి, రమేష్, రమణయ్య, ప్రకాష్, ఆర్.గోపాల్, కే.నరేందర్‌లు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై వెళుతున్న రాథోడ్ కృష్ణను అదుపులోకి తీసుకున్నారు. స్టేషన్‌కు తరలించి విచారించగా ఈ నెల 22న ఆదిలాబాద్ పట్టణంలోని ఖుర్షిద్‌నగర్‌లోని పెట్రోలు బంకు వద్ద సైతం ద్విచక్రవాహనం చోరీ చేసినట్లు అంగీకరించాడు. అతడి నుంచి నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అతడు ఇది వరకు ద్విచక్రవాహనం చోరీ కేసులో మూడు నెలలు కరీంనగర్ జైల్లో శిక్ష అనుభవించి బయటకు వచ్చినట్లు తెలిసిందన్నారు. పలు జిల్లాల్లో తొమ్మిది కేసులు ఉండగా ఆదిలాబాద్‌లో రెండు కేసులున్నాయి. నిందితుడిని జుడీషియల్ కస్టడీకి పంపించామన్నారు. శనివారం ద్విచక్ర వాహనం చోరీ అయినట్లు ఫిర్యాదు రాగా ఆదివారం నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులను ఎస్పీ గౌష్ ఆలం, డీఎస్పీ జీవన్‌రెడ్డి అభినందించారు.

నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలతో సీఐ కరుణాకర్‌రావు, ఐడీ పార్టీ పోలీసులు

ఉరేసుకొని కూలీ ఆత్మహత్య

ఆదిలాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే : పట్టణంలోని బంగారుగూడ కాలనీకి చెందిన ఎల్.కిరణ్‌కుమార్(35) అనే కూలీ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఏఎస్‌ఐ మారుతి తెలిపారు. కిరణ్‌కుమార్ కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఏడేళ్ల కిందట ఆదిలాబాద్‌కు చెందిన శిరీషతో వివాహమైంది. కొంతకాలం వారి కాపురం సాఫీగా సాగింది. కానీ కిరణ్‌కుమార్ మద్యానికి బానిసై పని చేయకుండా ఖాళీగా ఉంటున్నాడు. నెల కిందట భార్య పుట్టింటికి వెళ్లింది. మనస్తాపానికి గురైన అతడు శనివారం రాత్రి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అదే కాలనీలో వేరే చోట ఉంటున్న తండ్రి ఆదివారం ఉదయం వచ్చి చూడగా ఉరేసుకొని కనిపించాడు. పోలీసులకు సమాచారం అందించారు. అతడికి ఇద్దరు కుమార్తెలు, ఒక్క కుమారుడు ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

గంజాయి విక్రయిస్తున్న ఒకరి పట్టివేత

బేల, న్యూస్‌టుడే : మండలంలోని సహేజ్‌తండాకు చెందిన జాదవ్ హీరామన్ గంజాయిని ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ వద్ద విక్రయించేందుకు తరలిస్తుండగా ఆదివారం పోలీసులకు పట్టుబడ్డాడు. బేల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ సాయినాథ్ వివరాలు వెల్లడించారు. హీరామన్ తన ఇంటి వద్ద గతేడాది నాలుగు గంజాయి మొక్కలు సాగు చేశాడు. దుబ్బగూడ(ఎస్) టీ జంక్షన్ వద్ద బేల ఎస్‌ఐ రాధిక, పోలీసులు కలిసి అతడిని పట్టుకున్నారన్నారు. రూ.32,250 విలువైన గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్‌ఐ రాధిక, పోలీసులు పాల్గొన్నారు.

దేశీదారు...

తలమడుగు: మహారాష్ట్ర నుంచి అక్రమంగా తీసుకొస్తున్న దేశీదారును పట్టుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ అంజమ్మ వివరాల ప్రకారం.. తలమడుగు మండలం లింగికి చెందిన ఎగ్గ చిన్నన్న అనే వ్యక్తి మహారాష్ట్ర నుంచి ఆదివారం దేశీదారు సీసాలను తీసుకొస్తున్నాడన్న సమాచారంతో లక్ష్మీపూర్ చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేసి పట్టుకున్నారు. 49 దేశీదారు సీసాలను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

కరాటే పోటీల్లో గురుకుల విద్యార్థినుల ప్రతిభ

బోథ్, న్యూస్‌టుడే : బోథ్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఆదివారం నిర్మల్‌లో నిర్వహించిన చుక్క ధర్మ రాజు మెమోరియల్ నేషనల్ కరాటే ఛాంపియన్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల విద్యార్థులు 8 బంగారు, 6 రజత పతకాలను సాధించినట్లు కరాటే మాస్టర్ రాజు పేర్కొన్నారు. కరాటే మాస్టర్‌ను, పీఈటీ అనూషను పాఠశాల ప్రిన్సిపల్ సంగీత అభినందించారు.

పతకాలతో విద్యార్థినులు

శునకాలతో బెంబేలు

గ్రామాల్లో శునకాల బెడద తీవ్రంగా ఉంది. ఎప్పుడు, ఎక్కడ, ఎలా దాడి చేస్తాయోనని అంతా భయపడుతున్నారు. సిరికొండలో ఉర్దూ పాఠశాలకు వెళుతున్న విద్యార్థులను భయపెట్టాయి. పాఠశాలకు వెళుతున్న విద్యార్థుల వైపు దాదాపు 10 కుక్కలు దూసుకురావడంతో వారు భయపడిపోయారు. అటుగా వెళ్లేవారు వాటిని తరిమేశారు. కొన్ని రోజుల కిందట గ్రామంలో 8 మందిపై దాడి చేయగా, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో స్థానికులతో పాటు ఆయా ప్రాంతాల నుంచి వచ్చే వారు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. **- న్యూస్‌టుడే, సిరికొండ**



'పంచాయతీ' భవనానికి ఎనిమిదేళ్లు

జైనథ్ బస్టాండ్ ఎదురుగా ఉన్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణం ఎనిమిదేళ్లుగా సాగుతూనే ఉంది. ఉపాధి హామీ నిధులు రూ.13 లక్షలతో 2016లో ఈ భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. తొలుత స్లాబ్ వేసి వదిలేశారు. కొన్నాళ్ల తర్వాత గోడల నిర్మాణం చేపట్టారు. తర్వాత గుత్తేదారు నిర్మాణ పనులను వదిలేసి వెళ్లిపోవడంతో అసంపూర్తిగా కనిపిస్తోంది. అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. **- న్యూస్‌టుడే, జైనథ్**

కిడ్నీ బాధితుల ఇబ్బందులిక దూరం

స్థానికంగానే వాస్క్యులర్ శస్త్ర చికిత్స

న్యూస్‌టుడే, ఆదిలాబాద్ వైద్య విభాగం

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కిడ్నీ బాధితులకు వరంగా మారనుంది. మొదటిసారి డయాలసిస్ చేయించుకునే వారి ఇబ్బందులు దూరం కానున్నాయి. మూత్ర పిండాలు చెడిపోయిన బాధితులకు రక్తశుద్ధి చేయాలంటే మొదట వారికి వాస్క్యులర్ శస్త్ర చికిత్స తప్పకుండా చేయాల్సిన అవసరం ఉంది. అది చేయకపోతే డయాలసిస్ చేయటానికి ఇబ్బందులు ఎదురవుతాయి. డయాలసిస్ కేంద్రాలున్న అన్ని ఆసుపత్రుల్లో ఈ శస్త్ర చికిత్స చేయటానికి అవకాశాలు లేవు. బాధితులు హైదరాబాద్ వెళ్లి శస్త్రచికిత్స చేయించుకొని రావాల్సి వచ్చేది. అయితే రాష్ట్ర ప్రభుత్వం రూ.32.70 కోట్లతో ఏడు జిల్లాల్లో వాస్క్యులర్ శస్త్ర చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఇందులో ఆదిలాబాద్ జిల్లా సైతం ఉండటంతో జిల్లా వాసులకు ఇబ్బందులు దూరం కానున్నాయి.

ఆదిలాబాద్ రిమ్స్ డయాలసిస్ కేంద్రంలో ప్రస్తుతం 95 మంది బాధితులు డయాలసిస్(రక్త శుద్ధి) చేయించుకుంటున్నారు. వీరిలో 85 మంది బాధితులు ఇది వరకే హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో వాస్క్యులర్ సర్జరీ చేయించుకొని చేతికి ఫిస్టుల అనే కెనెలా పరికరాన్ని ఏర్పాటు చేయించుకున్నారు. మరో పది మంది బాధితులు రక్తశుద్ధి చేయించుకుంటున్నప్పటికి వాస్క్యులర్ సర్జరీ చేయించుకోలేదు. వీరికి మెడ కింది భాగంలో ఏవీ జుగులర్ పరికరం అమర్చి నరాల నుంచి రక్తశుద్ధి చేస్తున్నారు. అయితే ఈ విధానంలో బాధితులకు అంటు వ్యాధులు సోకి ప్రాణాపాయం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. వాస్క్యులర్ శస్త్ర చికిత్స చేయించుకొని ఫిస్టులను చేతితో ఏర్పాటు చేసుకోవటం సురక్షిత విధానమంటున్నారు. పలు కారణాల వల్ల వాస్క్యులర్ శస్త్ర చికిత్స చేయించుకోని మూత్ర పిండాల బాధితులకు రక్తశుద్ధి చేయటం తప్పని సరైనప్పుడు అంటే ప్రాణాపాయం ఉంటుందనుకున్నప్పుడు తాత్కాలికంగా జుగులర్ విధానంలో డయాలసిస్ చేస్తుంటారని పేర్కొంటున్నారు.

వాస్క్యులర్ సర్జరీ కేంద్రం ఆదిలాబాద్ రిమ్స్ డయాలసిస్ కేంద్రంలో ఏర్పాటు చేస్తే అదనంగా ఒక నెఫ్రాలజిస్ట్ సర్జన్ నియామకం జరిగే అవకాశాలున్నాయి. ప్రస్తుతం ఈ కేంద్రానికి నెఫ్రాలజిస్ట్ సర్జన్ లేరు. అతి త్వరలో వాస్క్యులర్ సర్జరీ రిమ్స్ డయాలసిస్ కేంద్రంలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

రిమ్స్ డయాలసిస్ కేంద్రంలో రక్తశుద్ధి చేయించుకుంటున్న బాధితులు

ఇటీవల కొత్తగా ఏర్పాటు చేసిన నాలుగు డయాలసిస్ యంత్రాలు. త్వరలో ఇవి ప్రారంభం కానున్నాయి.

ఇంకా ఉత్తర్వులు రాలేదు

వాస్క్యులర్ సర్జరీ కేంద్రం ఏర్పాటు విషయమై ఇంకా ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. త్వరలో ఉత్తర్వులు రావచ్చు. ఆ కేంద్రం ఏర్పాటైతే బాధితులకు వాస్క్యులర్ సర్జరీ స్థానికంగానే చేయడానికి అవకాశాలు ఏర్పడి వారి ఇబ్బందులు దూరమవుతాయి. ప్రభుత్వం ప్రత్యేకంగా నెఫ్రాలజీ సర్జన్‌ను నియమించే అవకాశాలు ఉన్నాయి.
- రాథోడ్ జైసింగ్, రిమ్స్ సంచాలకుడు

రహదారిపైనే మురుగు ప్రవాహం

ఇచ్చోడ ప్రధాన రహదారికి ఇరువైపులా సరైన కాలువలు లేక మురుగంతా రోడ్డుపై చేరి తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కాలువలో పలుచోట్ల పూడిక నిండి నీరు వెళ్లే పరిస్థితి లేదు. మురుగు నిల్వ ఉండి కంపు కొడుతోంది. ఇదే విషయం పంచాయతీ ఈఓ సూర్యప్రకాష్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. **- న్యూస్‌టుడే, ఇచ్చోడ**

తొంగి చూస్తున్న ప్రమాదం

బేల మండలం కాష్పి నుంచి బెదోడ గ్రామానికి వెళ్లే దారిలో విద్యుత్తు స్తంభం వంగిపోయి ప్రమాదకరంగా మారింది. రహదారి వైపు పడేలా వంగిపోయి ఉంది. దారి గుండా రాకపోకలు సాగించే వారు ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. **- న్యూస్‌టుడే, బేల**

దారి.. అధ్వానంగా మారి

నార్నూర్ మండల కేంద్రం నుంచి గాదిగూడ వెళ్లే ప్రధాన రహదారిపై బొప్పాపూర్ గ్రామ మూల మలుపు వద్ద భారీ వర్షాలతో పెద్ద గుంత ఏర్పడింది. ఉట్నూర్ నుంచి జివితికి వెళ్లే బస్సు సైతం ఆ మూలమలుపుపై తిరగక రాకపోకలు బంద్ అయ్యాయి. నిత్యం ద్విచక్ర వాహనాలు, జీపులపై ప్రయాణిస్తున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించి ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని రెండు మండలాల ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నార్నూర్**

గిరి గ్రామాల అభివృద్ధికి కృషి

దేడ్రాలో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బజార్‌హత్నూర్, న్యూస్‌టుడే : మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం అండగా ఉంటానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. దేడ్రా, గోసాయి ఉమర్డ, మాన్కాపూర్ గ్రామాలలో పర్యటించారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. మంజూరైన రోడ్ల నిర్మాణాలను త్వరలో ప్రారంభిస్తామన్నారు. బాలవికాస స్వచ్ఛంద సంస్థ సహకారంతో గోసాయి ఉమర్డ, దేడ్రా గ్రామాల్లో ఏర్పాటు చేసిన శుద్ధజల కేంద్రాలను ప్రారంభించారు. భారాస మండల కన్వీనర్ రాజారాం, యువజన సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు చిలుకూరి భూమయ్య, మండల భారాస నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

భారాసలో చేరిక

బోథ్: రాష్ట్రంలో గత ప్రభుత్వ పాలన గురించే ప్రజలు మాట్లాడుకుంటున్నారని, మాజీ సీఎం కేసీఆర్ పాలనే బాగుందని కొనియాడుతున్నారని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బోథ్ మండలం గుట్టపక్కతండాకు చెందిన మట్టా చందర్‌సింగ్, అనితలు ఆదివారం నేరడిగొండలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన ఆధ్వర్యంలో భారాసలో చేరారు. నాయకులు ప్రకాష్ సింగ్, నానక్ సింగ్, బాల్‌సింగ్, సుధీర్‌రెడ్డి, దేవీసింగ్ తదితరులు పాల్గొన్నారు.

దండారి ఉత్సవాలకు సన్నద్ధం

దండారి ఉత్సవాలకు నెమలి పింఛాలు తీసుకెళ్తున్న యువకులు

ఉట్నూర్ గ్రామీణం, న్యూస్‌టుడే : ఆదివాసీలు సంప్రదాయబద్ధంగా నిర్వహించుకునే దండారి ఉత్సవాలకు ఏజెన్సీ ప్రాంతాల ప్రజలు సన్నద్ధమవుతున్నారు. దండారి ఉత్సవాల్లో పాల్గొనేందుకు మూడు మాసాల ముందు నుంచే రాత్రి వేళ ఆదివాసీలు నృత్యాలు అభ్యాసం చేస్తున్నారు. గుస్సాడీ వేషధారణకు కావాల్సిన గుస్సాడీ టోపీలను నెమలి పింఛాలతో తయారు చేస్తున్నారు. నెమలి ఈకలను మంచిర్యాల ప్రాంతం నుంచి ఆదిలాబాద్‌కు తీసుకెళ్తున్నారు.

క్షేత్రస్థాయి పర్యటనకు జగిత్యాల జిల్లా విద్యార్థులు

ఇంద్రవెల్లి అమరుల స్తూపం వద్ద పాఠశాల విద్యార్థులు

ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే : ఆదివారం జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలోని అరబిందో పాఠశాల 9వ తరగతి విద్యార్థులు ఇంద్రవెల్లి అమరవీరుల స్మారక స్తూపం, కేస్లాపూర్‌లోని ఆదివాసీ ఆరాధ్య దైవం నాగోబా ఆలయానికి క్షేత్ర స్థాయి పర్యటనకు వచ్చారు. నాటి పోరాట ఘట్టాలను, నాగోబా దేవుడి చరిత్రను తెలుసుకున్నారు.

బతుకమ్మకు ఏజెన్సీ పూలు

హీరాపూర్ శివారులో ఆటోలో తరలిస్తున్న గునుగు పూలు

ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే : బతుకమ్మ పండగకు ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ఏజెన్సీ ప్రాంతంలో విరివిగా దొరికే గునుగు పూలను దూర ప్రాంతాలకు తీసుకెళ్తున్నారు. అక్టోబరు 2న ఎంగిలిపూల బతుకమ్మ కోసం మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్, జగిత్యాల జిల్లాలకు చెందిన మహిళలు ప్రత్యేక వాహనాలలో గునుగు పూలను తీసుకెళ్తున్నారు.

గోండి లిపి సృష్టికర్తల విగ్రహాలు ఏర్పాటు చేయాలి

కొట్నాక్ జంగు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నంగారాభేరి జిల్లా అధ్యక్షుడు జాదవ్ సంజీవ్‌నాయక్

నార్నూర్, న్యూస్‌టుడే : అక్షరాస్యత తక్కువ ఉన్న కాలంలోనే గోండి లిపిని సృష్టించి భద్రపర్చిన కొట్నాక్ జంగు, అర్క జైవంత్‌రావుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని నంగారాభేరి ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జాదవ్ సంజీవ్‌నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మండల స్థాయి నాయకులతో కలిసి ఇటీవల మృతి చెందిన కొట్నాక్ జంగు కుటుంబాన్ని పరామర్శించారు. ముందుగా జంగు చిత్రపటానికి నివాళులర్పించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏజెన్సీ ప్రాంతంలో లిపి, గుణింతాలను అభివృద్ధి పరిచి ఆదివాసీ సంస్కృతిపై గ్రంథాలు రాయడం సమాజానికే గర్వకారణమని కొనియాడారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు కర్మన్‌కర్ బ్రిజ్‌లాల్, మాజీ సర్పంచి సాందర్ రాథోడ్, జాదవ్ సూరజ్, తదితరులు పాల్గొన్నారు.

బంగారు పతకం సాధించిన బాలుడికి సన్మానం

బాలుడిని సన్మానిస్తున్న స్మైల్ సొసైటీ ప్రతినిధులు

ఎదులాపురం, న్యూస్‌టుడే : ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించి బంగారు పతకం సాధించిన బాలుడిని స్మైల్ సొసైటీ సభ్యులు ఆదివారం సన్మానించారు. బాలుడిని, తల్లిదండ్రులను సత్కరించారు. స్థానిక పిట్టలవాడకు చెందిన మాజీ సైనికుడు రాజు-జాహ్నవి దంపతుల నాలుగేళ్ల కుమారుడు సాయిలోహిత్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు కేమ శ్రీకాంత్, భూరె సురేష్, రామకృష్ణ, దత్తు తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య పాఠశాలలను ప్రారంభించనున్న ప్రధాని

ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.48 కోట్లతో ఇంద్రవెల్లి మండలం పాటగూడ, ఉట్నూరులో నిర్మించిన ఏకలవ్య మోడల్ పాఠశాలలను ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబరు 2న ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఝార్ఖండ్ రాష్ట్రం నుంచి ప్రారంభించనున్నారు. ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి అందిన సమాచారం మేరకు ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించడానికి జిల్లా బీఎస్ఎన్ఎల్ అధికారి ఎస్‌డీసీ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో 20 మంది సిబ్బంది 6 కి.మీ దూరం తీగలు ఏర్పాటు చేసేందుకు నానా కష్టాలు పడ్డారు. ఇందుకు రూ.లక్ష ఖర్చు చేస్తున్నట్లు ఎస్‌డీసీ తెలిపారు. ఉట్నూరు పీఎంఆర్‌సీలో ప్రధాన మంత్రి జాతీయ ఉన్నత గ్రామ అభియాన్ పథకాన్ని సైతం ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రారంభించటానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

పాటగూడకు అంతర్రాజ కనెక్షన్ ఏర్పాటు చేయిస్తున్న ఎస్‌డీసీ ప్రమోద్‌కుమార్, బీఎస్ఎన్ఎల్ సిబ్బంది

(c) eenadu